మహబూబాబాద్
శుక్రవారం 1 డిసెంబర్ 2023



జేపీఎన్ రోడ్‌లో వీల్‌చైర్‌లో వృద్ధురాలిని తీసుకొస్తున్న వలంటీర్లు



గొర్లవీడులో ఓటు వేసి వేలికున్న సిరాను చూపుతున్న రైతు





ధర్మసాగర్‌లో పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు గులాబీ పూలు ఇచ్చి స్వాగతం పలుకుతున్న సిబ్బంది



కాజీపేటలో ఓటు హక్కు వినియోగించుకున్న చిరు వ్యాపారి ➤

# ఓటోత్సాహం

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పల్లె, పట్టణ జనం ఉత్సాహంతో పో(ఓ)టెత్తింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 12 నియోజకవర్గాల్లో గురువారం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఐదేళ్లకోసారి వచ్చే 'ప్రజాస్వామ్య పండుగ'లో అందరూ భాగస్వాములై తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7గంటలకు పోలింగ్ మొదలుకాగా, మెజార్టీ కేంద్రాల్లో జనం బారులు తీరారు. మధ్యాహ్నం మందకొడిగా ఉన్న పోలింగ్ మళ్లీ సాయంత్రానికి పుంజుకున్నది. కాగా, మహబూబాబాద్, డోర్నకల్, పాలకుర్తి, వరంగల్ తూర్పులో రాత్రి 9గంటల వరకూ పోలింగ్ కొనసాగింది. ఇక యువతతో పాటు ఈసారి కొత్త ఓటర్లు ఎక్కువ సంఖ్యలో తరలివచ్చి తొలిసారి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయాచోట్ల ఏర్పాటుచేసిన మోడల్, విమెన్, యూత్ పోలింగ్ స్టేషన్లను అందంగా అలంకరించగా అందరినీ అమితంగా ఆకట్టున్నాయి. ఈ సందర్భంగా ఓటేసిన యువత అక్కడున్న ఓటర్స్ సెల్ఫీ జోన్‌లో 'ఐ కాస్ట్ మై వోట్' అంటూ సెల్ఫీలు, ఫొటోలు దిగి సోషల్ మీడియాలో పంచుకొని మురిసిపోయారు. వయోవృద్ధులు, దివ్యాంగులు సైతం బాధ్యతతో ఓటు వేసేందుకు ఉత్సాహం చూపగా వారికి ఇబ్బంది లేకుండా ఆటోలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించడంతో పాటు వీల్‌చైర్‌లో బూత్ వరకు తీసుకెళ్లి ఓటు వేయించారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, నవంబర్ 30

- ఉమ్మడి జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్
- సజావుగా సాగిన అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ
- పల్లెల్లో పోటెత్తిన చైతన్యం
- మధ్యాహ్నం తర్వాత పుంజుకున్న పోలింగ్
- దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు
- తొలిసారి ఓటేసేందుకు కొత్త ఓటర్ల ఆసక్తి



మహబూబాబాద్‌లోని కంకరబోడ్ పోలింగ్ కేంద్రాల్లో పోటెత్తిన ఓటర్లు



ఎనుమాముల మార్కెట్ పోలింగ్‌స్టేషన్(137) వద్ద బారులు తీరిన ఓటర్లు



ధర్మసాగర్ ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో క్యూలో ఉన్న ఓటర్లు



## గర్వంగా ఉంది..

నర్సంపేట రూరల్: ఎన్నికల్లో ఫస్ట్ టైం ఓటు వేయడం చాలా గర్వంగా ఉంది. నా జీవితంలో మొదటిసారి వేసిన ఓటును ఎప్పటికీ మరిచిపోను. మొదట్లో కొంత ఆందోళనకరంగా కనిపించినప్పటికీ పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నాక చాలా సంతోషం వేసింది.

- భీమగాని పూజ, భాంజీపేట, నూతన ఓటర్



## ఓటు నా బాధ్యత..

హనుమకొండ చౌరస్తా : నేను హైదరాబాద్ జేఎన్‌టీయూలో బీటెక్ చేస్తున్నా. మొదటిసారి ఓటు ఓటు వేసేందుకు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చాను. చాలామంది యువత ఓటు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారు. ఓటు వేసినప్పుడు నిజంగా నా ఓటు ఎంతో విలువైనదో అని తెలిసింది. ఇది నా బాధ్యత. ఇక నుంచి ప్రతి ఎన్నికల్లో తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకుంటా.

- చిలుక ప్రతిభ, హనుమకొండ






మానుకోటలో ఓటర్ సెల్ఫీ జోన్ వద్ద యువకుడు




జులైవాడలోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి క్యూలో నిలుచున్న మహిళా ఓటర్లు

## కొత్త అనుభూతి..



జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 30(నమస్తే తెలంగాణ) : నాకు కొత్తగా ఓటు హక్కు వచ్చింది. మొదటిసారి పోలింగ్ కేంద్రంలో అడుగుపెట్టి ఓటు వేయడం కొత్త అనుభూతినిచ్చింది. చాలా సంతోషంగా ఉంది. భూపాలపల్లిలోని రెస్క్యూ స్టేషన్‌లో ఓటు వేశాను. ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనది.

- బుర్ర కశ్యప్‌గౌడ్, ఇంజినీరింగ్ స్టూడెంట్



నర్సంపేట రూరల్ : ఓటేసేందుకు ఉత్సాహంగా వస్తున్న దివ్యాంగురాలు



ఎస్ఆర్ఆర్‌తోటలో ఓటు వేసిన తర్వాత తోటి ట్రాన్స్‌జెండర్లతో కలిసి వేలికున్న సిరాచుక్కను చూపుతున్న రాష్ట్ర ఎన్నికల ప్రచారకర్త లైలా



పోలింగ్ కేంద్రాల నుంచి సామగ్రిని భూపాలపల్లికి తీసుకొస్తున్న సిబ్బంది



నర్సంపేట రూరల్ : ప్రజలకు మాత్రలు అందజేస్తున్న వైద్య సిబ్బంది



భీమదేవరపల్లి: ముస్తాఫాపూర్‌లో పోలింగ్ కేంద్రం బయట సెల్‌ఫోన్లు



రఘునాథపల్లి : ఆటోలో ఉచితంగా దివ్యాంగులను తరలిస్తూ..



నడికూడ : తొలిసారి ఓటేసిన కవలలు రామ్‌లక్ష్మణ్



కొత్తవాడ పోలింగ్ కేంద్రంలో ఓటరు వేలికి ఇంక్ పెడుతున్న పోలింగ్ సిబ్బంది